
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 296 | బుధవారం 20 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

- అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన..
- ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం
- రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తు న్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించా రు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాల ని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. - మిగతా3లో

# ఇంటికో పారిశ్రామిక వేత్త



- స్టార్టప్ లకు ఊపిరి పోసేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- అమరావతితో పాటు ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 24 గంటల్లో రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు
- టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను
- ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

'ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామిక వేత్త రావాల నేదే నా నినాదం. ఈ లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు పనిచేస్తాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలకు కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐదు చోట్ల ఇన్నో వేషన్ కేంద్రాలను హబ్ అండ్ స్పోక్ మోడల్ లో ఏర్పాటు చేసినట్టు వివరించారు. బుధవారం మంగళగిరిలోని మయూరి టెక్ పార్కులో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'రతన్ టాటా ఆలోచనలను సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ - మిగతా3లో



## 'స్త్రీ శక్తి' పథకం మహిళలకు ఆర్థిక భరోసా

- ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళల్లో ఆనందం
- బస్ స్టేషన్‌లో సీఎం చంద్రబాబుకు జేజేలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత

**అమరావతి**

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంతో మహిళల్లో ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. బుధవారం పండిట్ నెహ్రూ బస్టేషన్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై మహిళల - మిగతా3లో

## తిరుమల వెంకన్న బ్రహ్మోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన టీటీడీ ఈవో శ్యామల రావు

**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 20**



సెప్టంబర్ 24వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో చేస్తున్న ఏర్పాట్లను టీటీడీ ఈవోజె. శ్యామలరావు, అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాలరీల్లో భక్తులు ఇబ్బంది పడకుండా వాహన సేవలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు. సెప్టంబర్ మొదటి వారంలోపు ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం ఈవో మీడియాతో సెప్టంబర్ 24వ తేది ధ్వజారోహణం రోజు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రతా చర్యలపై క్షేత్రస్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. మాడ వీధుల్లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం కోసం అదనపు సిబ్బంది నియమించనున్నట్లు తెలిపారు. గ్యాలరీల్లో ఉన్న ప్రతి భక్తుడికి - మిగతా2లో

# ఆసియా కప్‌కు భారత జట్టు మేనేజర్‌గా పి.వి.ఆర్. ప్రశాంత్





## అభినందనలు తెలిపిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు

**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 20**

విశాఖపట్నం నగరానికి చెందినఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు పి.వి.ఆర్. ప్రశాంత్ ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్ కోసం భారత జట్టు మేనేజర్‌గా నియమితులైయ్యారు. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటించింది. టీ20 ఆసియా కప్ దుబాయ్ వేదికగా సెప్టెంబరు 9 నుంచి 28 వరకు జరగనుంది. క్రికెట్ నిర్వహణ లో విశేష అనుభవం, క్రికెట్‌పై అచంచలమైన నిబద్ధత కలిగిన ప్రశాంత్ జట్టు నిర్వహణకు విలువైన అనుభవం, నాయకత్వం అందిస్తారని బీసీసీఐ విశ్వాసం వ్యక్తం చేసింది. విశాఖపట్నంలో చాలా సంవత్సరాలుగా ఒక క్రికెట్ క్లబ్ ని ఏర్పాటు చేసి క్రికెట్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు వివిధ జిల్లాల నుంచి యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించి తన క్లబ్లో ఆడించుకోవడంతో ప్రశాంత్ కి క్రికెట్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ లో ఒక టీం కి తన స్నేహితులు ద్వారా ఏర్పాటు చేయించి యువ క్రికెటర్లను ప్రోత్సహిస్తూ తన వంతు సహకారాన్ని అందిస్తూ ముందుకు పోతున్నారు ఆ జట్టులో కూడా వివిధ జిల్లాలకు చెందిన యువ క్రికెటర్లకు అవకాశం కల్పించారుఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో విశేష సేవలందించిన ఆయన నియామకం, జట్టు కార్యకలాపాలు సమన్వయం అవ్వడంలో, ఆటగాళ్లకు సమర్థవంతమైన సహకారం అందించడంలో కీలకపాత్ర పోషించనుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ , కొత్తగా నియమితులైన మేనేజర్ ప్రశాంత్ మార్గదర్శకత్వంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచేందుకు భారత క్రికెట్ టీమ్ ఎదురుచూస్తోంది. ఆసియా కప్ ఈసారి ఆసియా - మిగతా2లో

THE ANDHRA CRICKET ASSOCIATION ESTD : 1953

# ఇంటికో పారిశ్రామిక వేత్త

-మొదటిపేజీ తరువాయి


హబ్ ప్రారంభిస్తున్నాం. రతన్ టాటా నిరాడంబరత, దేశానికి చేసిన సేవ అందరికీ ఆదర్శం. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ప్రారంభించటం ఓ చారిత్రాత్మక సమయం. గివ్ బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని రతన్ టాటా అవలంభించారు. రతన్ టాటా ఆలోచనల్ని భవిష్యత్ తరానికి అందించాలన్న లక్ష్యంతోనే ఇన్నోవేషన్ హబ్ లను ప్రారంభించాం. విజయవాడ, విశాఖ, తిరుపతి, అనంతపురం లోనూ దీనికి అనుబంధంగా కేంద్రాలు పనిచేస్తాయి. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో ఇన్నోవేషన్ కేంద్రాలు ఉండాలని నిర్ణయించాం. యువతకు ఉన్న వినూత్న ఆలోచనల్ని క్రోడీకరించి ప్రోత్సహించేలా ఈ ఇన్నోవేషన్ హబ్ పని చేస్తుంది. యువపారిశ్రామిక వేత్తలు అవకాశాలను వాడుకోండి. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్న అంశాన్ని నేను విశ్వసించను. ఏపీ పారిశ్రామికవేత్తలు గ్లోబల్ కమ్యూనిటికీ సేవలందించేలా ఎదగాలని కోరుకుంటున్నా. అగ్రిటెక్ లో ఇన్నోవేషన్ కు విస్తతమైన అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, రక్షణ, ఇలా అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి.' అని సీఎం వివరించారు. సరైన ప్రభుత్వ విధానాలు అవలంభిస్తే ఆదాయం, సంపద వస్తుంది. భవిష్యత్ అంతా ఐటీ రంగానిదేనని నాడు గుర్తించాను. దేశంలో ఎవరూ చేయనంతగా ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాం. సంపద సష్టి జరగాలంటే ఆర్థిక వద్ధి అవసరం. గత 10 ఏళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. ప్రాంతాల వారీగా అభివద్ధి ప్రణాళికలు రచించాం. అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశాన్ని దేవుడు నాకిచ్చాడు. క్వాంటం వ్యాలీ,



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధింటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా అభివద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం.' అని చంద్రబాబు చెప్పారు. ఏపీలో ఇన్నోవేషన్, బిజినెస్ స్టార్టప్ ల కోసం రికార్డు స్థాయిలో 1,67,321 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 24 గంటల్లో ఈ స్థాయి రిజిస్ట్రేషన్లు జరగటంపై ఏపీ ఇన్నోవేషన్ సొసైటీకి గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. గిన్నిస్ వరల్డ్ రికార్డును ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు అందచేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో వివిధ స్టార్టప్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. రతన్ టాటా ఇన్నోవేన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు నారా లోకేష్ , నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, భారత్ ఫోర్జ్ చైర్మన్ బాబా కల్యాణి, అమర్ రాజా బ్యాటరీస్ చైర్మన్ గల్లా జయదేవ్ తదితరులు హాజరయ్యారు.

# ఖజానాకు భారంగా తాయిలాలు

**విజయవాడ :** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల పేరుమీద జరుగుతున్న తాయిలాల పంపకం ఖజానాకు పెనుభారంగా మారుతోంది. గతంలో వైసిపి, ప్రస్తుత కూటమి పోటీపడి మరీ అప్పుల మీద అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిజానికి అవసరంలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కానీ దానకర్ణులు అనిపించుకోవడం కోసం సరైన రాబడి రాకుండానే ఇలా ప్రభుత్వాలు సంక్షేమ పథకాల కోసం అప్పుల మీద అప్పులు చేస్తూ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేస్తున్న తీరు మేధావి వర్గాల్లో ఏపీ భవిష్యత్తుపై ఆందోళన పెంచుతోంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 లో దిగిపోయేసరికి కేవలం సంక్షేమ పథకాలు కోసం ప్రతి ఏటా 70 వేల కోట్ల వరకూ ఖర్చుపెట్టినట్టు ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. దీనికోసం వివిధ కార్పొరేషన్లలోని డబ్బులు సైతం వాడేసారని, ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి మరీ అప్పులు తెచ్చారని టిడిపి, జనసేన తీవ్రంగా ఆరోపించేవి. ఏపీలో అభివృద్ధి పూర్తిగా పడకేసింది అనేది వారి ప్రధాన విమర్శ గా ఉండేది. అమ్మ ఒడి, నాడు -నేడు లాంటి పథకాల వల్ల చాలామందికి మేలు జరిగిన మాట వాస్తవమే అయినా మిగిలిన అనేక పథకాల వల్ల రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అనేది చాలామంది ఎనలిస్ట్ లు, ఆర్థిక వేత్తల అభిప్రాయం. అటు అమరావతి పక్కకు పోయి, మూడు రాజధానుల వ్యవహారం బెడిసి కొట్టి, పోలవరం ప్రాజెక్టు అతిగతీ లేని పరిస్థితుల్లో పడిపోవడం తో చివరికి సంక్షేమ పథకాలు సైతం జగన్ ప్రభుత్వాన్ని కాపాడలేకపోయాయి. అప్పట్లో రాష్ట్రం లోని రోడ్ల పరిస్థితులపై సామాన్యులు, ఆటో డ్రైవర్లు, వాహన దారులు తీవ్ర అసంతృప్తి వెళ్ళబుచ్చేవారు. విచిత్రంగా వీరిలో చాలామంది సంక్షేమ పథకాల లబ్ది దారులే కావడం విశేషం. అంటే ప్రజలకు సంక్షేమంతో పాటుగా అభివృద్ధి, కనీస సౌకర్యాలు ముఖ్యమనేది చాలా స్పష్టంగా పాలకులకు తెలియజేసిన ఎన్నికల ఫలితాలు అవితెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రో డెవలప్మెంట్ లీడర్గా చంద్రబాబు కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎన్ని విమర్శలు వచ్చినా ఆర్థిక పరమైన సంస్కరణలకు ఏమాత్రం వెనుకాడే వ్యక్తి కాదని చంద్రబాబు నాయుడు పేరు తెచ్చుకున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకు పట్టం కట్టడానికి ముఖ్యమైన కారణం ఇదే. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు చంద్రబాబుపై రాష్ట్ర అభివృద్ధి అనే యాంగిల్ లోనే ప్రధానంగా ఓట్లు వేశారు. కేవలం సంక్షేమ పథకాలు కోసమే అయితే ఆ ఓటు జగన్ కే వేసి ఉండేవారన్న అభిప్రాయం చాలా మంది రాజకీయ నేతల నుండి వెలువడుతోంది. కానీ చంద్రబాబు మాత్రం సంక్షేమ



పథకాలలో కూడా తన ముద్ర చూపే దిశగా ఒకదాని వెంట ఒకటి పథకాలు అమలుచేసుకుంటూ వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే డెస్ప రేషన్ తో ఇచ్చిన హామీలపై అప్పట్లోనే మేధావివర్గాల నుంచి విమర్శలు వెలువడ్డాయి. ముఖ్యంగా 20లక్షల మంది యువకులకు నెల నెలా 3000 చొప్పున ఇస్తామన్న నిరుద్యోగ భృతి, 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 చొప్పున ఇస్తామన్న హామీ లపై అవెలా సాధ్యమన్న విమర్శలు బలంగా వచ్చాయి. దానికి తగ్గట్టే ఇటీవల రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా " మహిళలకు 1500 చొప్పున ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటూ " ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి చెప్పకనే చెప్పారు. ఎన్నడూ లేనట్టు మూడు లక్షల ఇరవై రెండు వేల కోట్లతో ప్రవేశ పెట్టిన 2025-26 ఏపీ బడ్జెట్లో కూడా వీటి పై స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ బడ్జెట్లో అధిక భాగం సంక్షేమ పథకాలకు కేటాయించారు. ఏపీ జీవనాడి అయిన పోలవరానికి బడ్జెట్ లో కేటాయించింది 6300 కోట్లు మాత్రమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నామని చెబుతూనే ఆర్థిక మంత్రి రెవిన్యూ లోటు 33 వేల కోట్లు, ద్రవ్య లోటు దాదాపు 80000 కోట్లుగా పేర్కొన్నారు. సంక్షేమ పథకాల మాట ఎలా ఉన్నా ఏపీ ప్రభుత్వం నుంచి ప్రజలు కోరుకుంటున్నవి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం, రాజధాని కి ఒక రూపం రావడం. వీటితోపాటు గుంతలు లేని రోడ్లు,లోపాలు లేని విద్య వైద్య సౌకర్యాలు. ప్రస్తుతం ఒకరిపై ఒకరు పోటీపడి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్న అంశాలకు అడ్డుకట్టుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఈ సంక్షేమ పథకాల హామీ లను మరింతగా పెంచే పనిలో కచ్చితంగా రాష్ట్రం లోని పార్టీలు పడతాయి. నిజం చెప్పాలంటే జగన్,చంద్రబాబు ఒక విధమైన పులి స్వారీ చేస్తున్నారనే చెప్పాలి. సవారీ చెయ్యలేరు.. అలాగని కిందకు దిగనూ లేరు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచిత హామీలతో పరుగులు పెట్టడంపై అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా చర్చించి ఒక కీలక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసిందని అభిప్రాయపడ్డారు సీనియర్ రాజకీయవేత్త, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్. ఆయన ప్రస్తుతం జాతీయ పార్టీ బిజెపిలో సభ్యుడిగా ఉన్నారు. ఇలా అన్ని పార్టీలు ఉచితాలకు సంబంధించిన హామీలపై ఒక బ్రేకుల్లేని విధానంతో ముందుకు సాగడం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థకు చేటు చేయడంతో పాటు పేదలను మరింత పేదలుగా మార్చేసే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు.

# సిక్కోలులో భయపెడుతున్న కుక్కలు

**శ్రీకాకుళం :** కిందటి నెల 14న జిల్లాలోని లావేరు మండలం మురపాక గ్రామంలో కుక్క కరవడంతో బొడ్డ అజయ్ అనే 24 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. అజయ్ మృతి చెందిన రోజుకి సరిగ్గా రెండు నెలల ముందు ఊరులో అతనికి కుక్క కరిచింది. అయితే కుక్క కాటును లైట్ తీసుకున్న యువకుడు యాంటి రాబీస్ వ్యాక్సిన్ చేయించుకోకుండా నిర్లక్ష్యం చేశాడు. దీంతో కిందటి నెల 14న ఇంటి వద్ద అజయ్ ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు యువకుడిని వెంటనే శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు అజయ్. అయితే అజయ్ మృతి చెందిన 34 రోజులకు అనగా సోమవారం మధ్యాహ్నం బూర్జ మండలం తోటవాడకు చెందిన దనాన అప్పమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలు కుక్క కాటుకు మృతి చెందింది.కిందటి నెల 27న ఒకేరోజు తోటవాడకు చెందిన అప్పమ్మతో పాటు అదే మండలంకి చెందిన అయ్యవారిపేట, అన్నంపేట కొల్లివలస, కంట్లాం గ్రామాలలో 15మందిని, రెండు ఎద్దులను పిచ్చి కుక్క కరిచింది. ఒక్క ఉదుటున అప్పమ్మపైకి ఎగిరి కన్ను పక్క భాగం అంతటిని నోటితో పట్టి పీకేసింది. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని శ్రీకాకుళం హాస్పిటల్కు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం మళ్లీ అక్కడి నుంచి విశాఖపట్నంలోని హాస్పిటల్కు తీసుకువెళ్లి చికిత్స చేయించారు. అయితే ఇటీవలే ఇంటిపట్టున ఉంటూ టైముకి మందులు వేసుకుంటుండగా ఆదివారం అడెన్గా ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చింది. దీంతో శ్రీకాకుళం ఉఉఊ కి తరలించారు కుటుంబసభ్యులు. దీంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అప్పమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందింది. కిందటి నెల అప్పమ్మను కరిచిన పిచ్చి కుక్కే.. రెండు ఎద్దులను కూడా కరిచింది. దీంతో కొద్ది రోజులకి ఆ ఎద్దులు కూడా చనిపోయాయి. అలా మాట్లాడిన మరుసటి రోజే అప్పమ్మ మృతి చెందింది. అప్పమ్మ మృతితో మిగిలిన కుక్కకాటు బాధితులు తమ ఆరోగ్యం పట్ల ఆందోళన చెందు తున్నారు. 2023 ఏప్రిల్లో జి.సిగడాం మండలం మెట్టవల సలో 18 నెలల చిన్నారిని కుక్క నోటితో కరుచుకొని సమీప తోటల్లోకి తీసుకువెళ్లి తీవ్రంగా గాయపరించింది. తరవాత తల్లిదండ్రులు చిన్నారిని రాజాం ప్రభుత్వ హాస్పిటలకి తరలిం చినప్పటికీ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. ఇలా కుక్కలు కరిచి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వాసులు కుక్కను చూస్తే చాలు బెంబేలెత్తి పోతున్నారు

## ఆసియా కప్ కు భారత జట్టు మేనేజర్గా పి.వి.ఆర్. ప్రశాంత్

-మొదటిపేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న అగ్ర జట్ల మధ్య జరగనుంది. భారత జట్టు మేనేజర్గా నియమితులైన ప్రశాంత్ కు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక బాధ్యత అందుకున్న పి.వి.ఆర్.ప్రశాంత్ ను బీసీసీఐ హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆసియా కప్ 2025లో భారత జట్టుకు ఘన విజయాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించింది.

## తిరుమల వెంకన్న బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈవో శ్యామల రావు

-మొదటిపేజీ తరువాయి

అన్న ప్రసాదాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది గరుడవాహన సేవకు 3 లక్షలకు పైగా భక్తులు విచ్చేశారని, అందుకనుగుణంగా ఈ ఏడాది అదనపు ట్రిప్పులు తిప్పేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా పార్కింగ్ ప్రణాళికలు రూపొందించి తిరుపతిలో కూడా పార్కింగ్ లు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు వచ్చేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో లోకనాథం, అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు సర్వే

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు :**
రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

## 'స్త్రీ శక్తి' పథకం మహిళలకు ఆర్థిక భరోసా

-మొదటిపేజీ తరువాయి

అభిప్రాయాలను మంత్రి ఎస్. సవిత అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి ఎస్. సవిత మీడియాతో మాట్లాడుతూ మహిళలను గౌరవించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఆకాశంలో సగం అవనిలో సగం అంటూ మహిళలు కూటమి పాలనలో స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించటం ఆనందంగా ఉందన్నారు. బస్ స్టేషన్ లో అవ్వని, అమ్మనీ, ఎవ్వరిని పలకరించినా ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జేజేలు పలుకుతూ, హదయ పూర్వకంగా అభినందనలను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం వల్ల మహిళలు ఎంతో ఆనందంతో బస్సుల్లో ప్రయాణించడం చూస్తుంటే ఎంతో ఆనందంగా కల్గుతుందన్నారు. సూపర్ సిక్స్ లో ఇప్పటికే ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాలను అమలు చేయడం జరుగిందని, పెన్షన్ లను అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత ఇచ్చిన వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశ్యంతో ఆస్తి హక్కు కల్పించారన్నారు. తదనంతరం అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. గత ప్రభుత్వం ధరలను పెంచి పేదవాడిని పలు ఇబ్బందులకు గురిచేసిందన్నారు. మా ప్రభుత్వం పేద వారికి బాసటగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు పోవాలనే ఉద్దేశ్యంతో వారికి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ఎదురులేదని వారు ఆర్థికంగా స్థిరపడే విధంగా వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు అవకాశాలిస్తే అద్భుతాలు సష్టిస్తారన్నారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు నెలకు కనీసం రూ. 3,000 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవటంతోపాటు ఏడాదికి రూ. 36,000 ప్రయాణ ఖర్చు కలిసి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కొరకు కషి చేస్తోందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం, టిఫిన్ అందిస్తున్నామన్నారు.

## రెండేళ్లలో 9లక్షల ఇళ్ల నిర్మాణం

**అమరావతి:** గృహ నిర్మాణశాఖ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసిందని, ఆరు లక్షల మందికి గృహ అవసరాలున్నట్టు గుర్తించామని మంత్రి పార్థసారథి తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రులు పార్థసారథి, నారాయణ మీడియాతో మాట్లాడారు. "ఎంత మందికి ఇళ్లు కావాలనేదానిపై 15 రోజుల్లో సర్వే చేస్తాం. ఎన్టీఆర్ హౌసింగ్ కింద గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. హౌసింగ్, టిడ్కో కలిపి 2లక్షల ఇళ్లు సంక్రాంతికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పీఎంఏవై కింద మిగిలిన 5లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. రెండేళ్లలో మొత్తం 9లక్షల ఇళ్లు పూర్తి చేసేలా హౌసింగ్ విభాగం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం రూ.2,900 కోట్ల కేంద్రం నిధులను మళ్లించింది. అప్పటి ఆర్థిక అవకతవకలను సీఎం దృష్టికి తీసుకెళ్లాం. గత ప్రభుత్వం తప్పిదం కారణంగా లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐలు రూ.140 కోట్లను సీఎం ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వం చెల్లించింది" అని మంత్రులు వివరించారు.


## 10 వేల మంది ఆడపడుచులకు చీరలు.. పవన్ కానుక..

**కాకినాడ :** శ్రావణమాసం చివరి శుక్రవారం పిఠాపురం పాదగయలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నారు.. పదివేల మంది ఆడపడుచులకు చీరలను, పసుపు, కుంకుమ పవన్ కళ్యాణ్ కానుకగా అందజేయనున్నారు..పిఠాపురం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. నియోజకవర్గం కోసం ఆయన చేసే పనులు చూసి అదృష్టం చేసుకున్నారురా బాబూ అంటున్నారు పక్కన నియోజకవర్గ ప్రజలు.. ఎందుకంటే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం అవకాశం కుదిరినప్పుడల్లా ఏదోలా తీర్చేసుకుంటున్నారని మరికొంత మంది చెప్పు కొస్తున్నారు.. ఇప్పుడు మళ్లీ పిఠాపురం నియోజకవర్గం వార్తల్లో నిలుస్తోంది..సాధారణంగా వరలక్ష్మి వ్రతాలు ఇళ్లల్లోనూ, లేదా ఏదైనా పుణ్యక్షేత్రాల్లోనూ జరుగుతుంటాయి.. ఇంకా అనుకుంటే సామూహిక వ్రతాలు నిర్వహిస్తుంటారు.. అయితే ఈసారి పిఠాపురం నియోజకవర్గంలో జరిగే వరలక్ష్మి వ్రతాలు చాలా ప్రత్యేకంగా జరుగుతాయంటున్నారు జనసేన నేతలు..

# ఉపరాష్ట్రపతి పదవికి బిసి లు అర్హులు కారా!

- ఇండియా కూటమి కి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ప్రశ్న?
- రాహుల్ గాంధీ గారు సమాధానం చెప్పాలి.
- పోతుల నాగరాజు రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 20:** ఉపరాష్ట్ర పదవికి బీసీలు అర్హుల కార బీసీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి నిలబెట్టదా అని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోతుల నాగరాజు నిలదీశారు. నిన్న సర్వాయి స్టాచ్యూను కూడా స్టంట్ కు వాడుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవీంద్ర భారతికి రాకముందే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారిని ఖరారు చేసే వేంచేశారు.దేశ చట్ట సభలు,బ్యూరోక్రసీ, రాజ్యాంగ బద్ధ హెూదాలు, పారిశ్రామిక రంగాలు ఇలా కీలకమైన అంగాల్లో బడుగుల అంకెలు వల్లిస్తూ, గణన జపం వల్లెవేస్తున్న రాహుల్ గాంధీ కి..ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలిపేందుకు దేశంలో ఏ బీసీలోనూ అర్హతలు కనిపించకపోవడం వింతే కదా.?. పైగా కులగణన రోల్ మోడల్ గాలించి గుర్తించిన సుదర్శన్ రెడ్డి నే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాహుల్ గాంధీ దేశం ముందు నిలబెట్టారు. సుదర్శన్ రెడ్డి గారి అర్హతలు, సర్వీస్ తదితర అంశాలపై ఎవ్వరికీ భిన్నాభిప్రాయాలేం ఉండకపోవచ్చు. కానీ రాహుల్ రాగంతో బడుగుల విముక్తి గీతం జతకలవడం లేదన్నదే ఆశ్చర్యంగా ఉన్నది.అసలు శాపమేది..?..పాపమెవ్వరిది..?. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చట్ట, న్యాయ,రాజకీయ అన్ని ప్రయత్నాలు చేసి చివరికి ప్రధాని మోదీనీ కోరి, ఏదారీ కానరాక చివరికి సుప్రీం కోర్ట్ తీర్పు పరిమితి మేరకే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపింది. అసలు రిజర్వేషన్లపై 50% పరిమితి సుప్రీం కోర్ట్ విధిస్తే,



కుల గణన, కమిషన్ ల కసరత్తు, చట్టాల రూపకల్పనలో కావల్సినవన్నీ తప్పులన్నీ కావాలనే చేసేసి, హైదరాబాద్లో హంగామా, ఢిల్లీలో డ్రామాలతో థ్రిల్లింగ్, కిల్లింగ్ సిరీస్ టెలికాస్ట్ చేస్తున్నదే రేవంత్ రెడ్డి సర్కార్ అని అందరికీ తెలుసు. అయినా ముందుకు పోలేక వెనక్కి రాలేక నీలోని రోదన ఆర్తనాదంగా మారిందని తేటతెల్లమైంది. అని పోతుల నాగరాజు అన్నారు

# కందుకూరు ఎంఐజీ లేఔట్ లో
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత





- కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్
- 40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత
- పండమేరు వాగుకు కొత్త హంగుల దిశగా అడుగులు

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 20 :** రాప్తాడు నియోజకవర్గంలోనిఅనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు - రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో ఏర్పాటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్శియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విధ్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.

**పండమేరు వాగుకు కొత్త హంగులు**

రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చన్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018-19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే.. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్ గా మారుతుందన్నారు...

## వర్కింగ్ జర్నలిస్ట్ ల నూతన కమిటీ ఏర్పాటు

- అధ్యక్షులుగా బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్, కోశాధికారిగా ఖాజావలి.



**పోరుమామిళ్ల, ఆగస్ట్20 (అంకుశం పత్రిక):** పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు బుధవారం పోరుమామిళ్ల మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు అందరూ కలిసి పోరుమామిళ్ల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ను ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు మొత్తం 15 మంది సభ్యులు గల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చెందులూరు బ్రహ్మయ్య( ప్రభ దిన పత్రిక) ఉపాధ్యక్షులుగా శంఖవరం గురుస్వామి (అంకుశం దినపత్రిక) బాలాజీ (స్వంతంత్ర సంగ్రామం దిన పత్రిక), ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్ (సన్ ఫ్లవర్ న్యూస్ పత్రిక) కార్యనిర్వాహక కార్యదర్శిగా నరసింహులు (ది జర్నలిస్ట్ దినపత్రిక), సంయుక్త కార్యదర్శులుగా వరికుంట్ల పుల్లయ్య (శ్రేష్ఠ దిన పత్రిక), ఎల్లయ్య (కడప జ్యోతి దిన పత్రిక), రామచంద్ర (అమరావతి దిన పత్రిక), కోశాధికారిగా ఖాజావలి (నమస్తే సీమాంధ్ర దిన పత్రిక) కమిటీ మెంబర్లుగా ప్రవీన్ (ఏవిటివి), కిషోర్ కుమార్ (పొలిటికల్ దిన పత్రిక), ఉపేంద్ర (హెచ్ 9 టివి), సిద్దయ్య (సిసి 9 టివి) శ్రీనివాసులు (నమస్తే సీమాంధ్ర) వెంకటరెడ్డి (వి6 టివి) లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తాం ఈ సందర్భంగా నూతనంగా ఎంపికయిన అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మయ్య, విజయకుమార్లు మాట్లాడుతూ... మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం పోరాటం మొదలు పెడతాం అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమాజానికి చేరవేస్తున్న జర్నలిస్టులపై ఈ మధ్య కాలంలో దాడులు, బెదిరింపులు ఎక్కువవుతున్నాయని, అలాంటి భాధిత జర్నలిస్టులకు యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 20(అంకుశం పత్రిక):** పట్టణంలోని గిరినగర్ లో హెూరేబు గ్లోరీ ప్లేయర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 'అమ్మ' కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు చేయించుకున్న 50 మందికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, పాస్టర్ పిడతల బాల యేసు, ఇమ్మానుయేల్, వీరి సల్మాన్, పొట్టి పోగు దానమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్ఫ్ సీఈవో వాకాటి కరుణాకు
## ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఆగస్టు 20:** శ్రీ సత్య సాయి జిల్లాలో పర్యటనకు విచ్చేసిన సెల్ఫ్ సీఈవో శ్రీమతి వాకాటి కరుణ గారికి పుట్టపర్తిలో ఘన స్వాగతం లభించింది. తేదీ 20.08.2025 (బుధవారం) ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథిగృహం లో సెర్ఫ్ సీఈవో, సెక్రెటరీ టు గవర్నమెంట్, ఎక్స్-అఫిషియో శ్రీమతి వాకాటి కరుణ,, గారికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్. ఇతర అధికారులు

## కేంద్రమంత్రి చంద్ర శేఖర్ ను
## కలిసిన పయ్యావుల కేశవ్




**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 20:** న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.లిరాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇతర అంశాలపై కేంద్ర మంత్రులతో పయ్యావులకేశవ చర్చించారు.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు జిల్లా ఎస్పీ... - ప్రతాప్ శివ కిషోర్



**అంకుశం న్యూస్ ఏలూరు ఆగస్టు 20:** గోదావరి వరదలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సురక్షిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లాలని కోరారు. వేలేరుపాడు మండలంలో ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలు అయిన రేపకగొమ్ము గ్రామంలో పర్యటించారు.గ్రామస్థుల తో మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి 43 అడుగులు దాటి ప్రవహిస్తున్నది.ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.కావున గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలను కోరారు.అదేవిధంగా పశు వులను కూడా ముందస్తుగా గ్రామం నుండి తరలించుకోవాలని తెలిపారు.అనంతరం వేలేరుపాడు రుద్రంకోట గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద గోదావరి అధికారులతో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ఎవ్వరిని గోదావరి వద్దకు వెళ్లకుండా బారి కేడ్లు ఏర్పాటు చేశారు.అత్యవసర పరిస్థితుల కోసం బ్రిడ్జి వద్ద అధికారులు లాంచీని ఏర్పాటు చేశారు.ఆయన పర్యటనలో కుక్కునూరు %ఎఅ% రమేష్ బాబు, వేలేరుపాడు %వా×% నవీన్ కుమార్ జిలుగుమిల్లీ %ఎఅ%,మరియు పోలీసు సిబ్బంది, వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, దేవిరెడ్డి సుధాకర్ మంచర్ల సమ్మయ్య బర్ల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కపిలేశ్వరపురంలో దేవస్ధాన కమిటీల ప్రమాణస్వీకారం లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 20:** కపిలేశ్వరపురం మండలం కపిలేశ్వరపురం గ్రామంలో శ్రీ అగస్త్యేశ్వర పాపవినాశేశ్వర స్వామి దేవస్థానం శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం ల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఆయా దేవస్థానాల లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళ కు కూటమి నాయకులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానాల లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఇ.ఒ నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ అగస్త్యేశ్వర పాపవినాశేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా పితాని రామచంద్రరావు, మెంబర్లుగా బి.సూరిబాబు, పి.జ్యోతి, టి.వెంకటలక్ష్మి, కె.సతీష్, కె.నాగబాబు, వై.సీతారామం, వి.వీరవేణి, పి.చంద్రశేఖరరావు లు నియమితులయ్యారు. శ్రీ జనార్ధన స్వామి దేవస్థానం చైర్మన్ గా కె.అచ్చుతరామారావు, మెంబర్లుగా జి.సూర్యనారాయణ మూర్తి, జె.చిరంజీవి, కె.నూకరాజు, కె.శ్రీరామ వెంకట సత్య నాగమోహన్, జి.భవాని, కె.సోమరాజు, వి.మంగ, కె.విజయలక్ష్మి దేవి లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

## కామన ఆద్వర్యంలో
## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 20:** దేశంలో సాంకేతిక విప్లవానికి దివంగత రాజీవ్ గాంధీ అధ్యులని అన్నారు. భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మండపేట నియోజకవర్గంలో పలుచోట్ల బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతు అతిచిన్న వయస్సు లో ప్రధాన మంత్రి అయిన నాయకుడు ఒక్క రాజీవ్ గాంధీ మాత్రమే నని పేర్కొన్నారు. యువత కు 18 సంవత్సరం లకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దే నని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని అభివృద్ధి చేసి ప్రతి గ్రామం లో ఇంటర్నెట్ సదుపాయం ను కలుగజేసి ,ప్రతి వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ ఉన్నదంటే అది రాజీవ్ కృషి అని పేర్కొన్నారు.దేశ సమైక్యత, సమగ్రతల కోసం, ప్రతి ఒక్కరు కృషి చేస్తామని కామన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పాడిసెట్టి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మగ్గం రాజు,పార్టీ నాయకులు పర్వతిన వీర వెంకట సత్యనారాయణ, గంగ్రోతుల రామచంద్రరావు, మేకా జగద్గురు, రామిశెట్టి సరయ్య, ముగ్గుళ్ల బ్రహ్మయ్య, కుచ్చు బాబీ,కామన నాగరాజు, వల్లభదాసు చిన్న, ముగ్గుళ్ల శ్రీను, జొన్నడ ప్రసాద్, తేలు సీతారామయ్య, నరెడ్ల సాయి, ఎం.సత్యన్నారాయణ, బండారు వెంకటేష్,వాసిరెడ్డి బాబురావు,కె. వెంకటేశ్వర్లు, జె.కిరణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం

- :మంగళగిరి వద్ద రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (RTIH) ను, ఐదు ప్రాంతాల్లో RTIH స్పోక్ లను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- : ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగింది రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 20:** అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కు శ్రీకారం చుట్టారు. బుధవారం మంగళగిరిలో మయూరి టెక్ పార్కు నందు ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను, రాష్ట్ర వ్యాప్తంగా 5 రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ (RTIH) లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్, అనంతపురము జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ రాష్ట్రంలో తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురములలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ స్పోక్ లను మంగళగిరి నుంచి వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధం చేయడం జరిగిందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ స్టార్టప్ ఇన్నోవేషన్ స్పోక్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ఈ RTIH కేంద్రం నందు రియల్ ఎస్టేట్ చేసే వారు భూమి కొనుగోలు చేసే వారు పట్టాలు సక్రమంగా ఉన్నాయో లేదో అని పరిశీలించుకొనే విదంగా యాప్, బయో ఫర్టిలైజర్ వంటివి చేయడం, చిన్న పెద్ద బిజినెస్ చేయుటకు మానవ ఇంటరాక్షన్ లేకుండా ఎఐ అనుసంధానంతో ఒక ఏజెంట్ లా తయారు చేయడం తదితర స్టార్ట్ అప్ లను ఎలాంటి ఆర్థిక స్తోమత లేని వారు కూడా చేయడం ఎంతగానో స్ఫూర్తిదాయకంగా ఉందని, వినూత్నమైన కొత్త కొత్త ఆలోచన లు రాష్ట్రంలో ఉన్న యువతకు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తించి ఆంధ్రప్రదేశ్ ను ఇన్నోవేషన్ హబ్ గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కలలు సాకారం చేయడానికి మొదలు అయిందని తెలిపారు. జిల్లాలో నాలెడ్జి పార్టనర్ గా సెంట్రల్ యూనివర్సిటీ జేఎన్టీయూ లు ఉన్నాయని,ఈ ఇన్నోవేషన్ హబ్ కు డైరెక్టర్ గా జిల్లా కలెక్టర్ తరపున జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఉన్నారని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలు ఉన్నాయని, అనంతపురము, కర్నూలు ఉమ్మడి జిల్లాలలో ఉన్న విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంతకుముందు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ నందు వివిధ సంస్థలు, స్టార్టప్స్, పరిశ్రమల ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి వారి నుండి వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి జి.రవిశంకర్ రెడ్డి, జె.ఎస్.డబ్ల్యు గ్రూప్ ప్రతినిధి ఎం.పసుపాలక్, రైమండ్ గ్రూప్ ప్రతినిధి నవీన్ శర్మ, భారత్ ఫోర్జ్ యోగేష్ ఇనాంధర్, అల్ట్రాటెక్ ప్రతినిధి గోపాల్ రెడ్డి, అర్జస్ స్టీల్స్ ప్రతినిధి నరేందర్, షిప్లాన్ డ్రగ్స్ ప్రతినిధి చౌదరి, ఫ్యాప్సి అసోషియేషన్ శేషాంజనేయులు, ఫ్యాప్సియా నాగరాజు, అటల్ ఇంకుబేషన్ డా.చంద్రమౌళి, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి డిఈ రాజగోపాల్, ఏ బాల కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలోపోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తీ చేయాలని సూచించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 20:** రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ కానిస్టేబుల్ ఫలితాలను ప్రకటించిన విషయం తెలిసిందేఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు, సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు.

# ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఘనంగా ప్రారంభం.!

- మొదటి రోజు రెండు మ్యాచ్‌లలోనే ఉత్కంఠభరిత పోటీలు! ప్రేక్షకుల మురిసే ఆటతీరు
- టోర్నమెంట్ మొదటి రోజే ఉత్కంఠ భరిత పోరాటాలు... క్రీడాభిమానులకు పండగ వాతావరణం.
- యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక టోర్నమెంట్ - హరీష్ బాబు
- మోడీ, సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా క్రికెట్ సీజన్-2 టోర్నమెంట్ - హరీష్ బాబు





**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 20:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం DSP హేమంత్ కుమార్, ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, RDT స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన అనంతరం, డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి GANI - XI జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ లా జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణం. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం మరియు టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అని తెలిపారు. టోర్నమెంట్ సీజన్-2లో మరిన్ని ఉత్కంఠభరితమైన పోరులు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, DSP హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, RDT స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్, చిన్న లింగమయ్య, అంజి, కృష్ణాపురం జమీర్, సోమ్లా నాయక్, భాను,రాధమ్మ, మహాలక్ష్మి, శారద, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 20:** తమ వద్ద పని చేసే చేనేత కార్మికుల సంక్షేమం కోసం మాధవ సిల్క్స్ దాశెట్టి నాగరాజు కృషి చేస్తున్నారు.తల్లి కీ. శే. శ్రీ మతి దాశెట్టి ఓబుళమ్మ ఆశీస్సులతో ఆయన తన తండ్రి దాశెట్టి నారాయణ స్వామి ఆదర్శం తో దాశెట్టి నాగరాజు విశేష కృషి చేస్తున్నారు. పట్టు చేనేత చీరలు నాణ్యమైనవి మహిళలకు మగ్గం పై నేత నేసిన పట్టు చీరలు, ధర్మవరం పట్టు చీరలు మహిళలకు నచ్చినవి వారు మెచ్చినవి తమ వద్ద లభిస్తాయన్నారు.ప్రపంచంలో ధర్మవరం పట్టు చీరలకు మంచి పేరు ఉందని అన్నారు.పట్టు చేనేత ప్రగతి పూర్వ వైభవం మరువలేనిది అన్నారు.



## వనరుల పునరుద్ధరణ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సమాధానం.



**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 20:** దేశంలో స్థిరమైన వ్యర్థ నిర్వహణ, వనరుల పునరుద్ధరణ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు కలిసి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం , భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.భారత ప్రభుత్వ విభాగాల మద్దతుతో గాజు, ప్లాస్టిక్‌లు, ఇ-వ్యర్థాలు, లోహాలు , ఇతర సేంద్రియేతర ఘన వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడానికి అనేక ఆధునిక సాంకేతికతలు అభివృద్ధి చేయబడ్డాయని, ఈ సాంకేతికతలు స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, వ్యర్థ వనరుల సమర్థ వినియోగాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాయని, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ కింద ప్రాజెక్టులకు రూ.44.72 కోట్లు కేటాయించిందని, అందులో రూ.40.09 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారు. సిఎస్ఐఆర్ అనుబంధ ప్రయోగశాలలకు సాంకేతిక అభివృద్ధి కోసం రూ.71.12 కోట్లు కేటాయించిందని, ఎంఈఐటివై సర్క్యులర్ ఎకానమీ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రూ.165.28 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఆమోదించి, అందులో ?46.06 కోట్లు విడుదల చేసిందని, వాణిజ్యీకరణలో భాగంగా సిఎస్ఐఆర్ ప్రాజెక్టులు రూ.12.72 కోట్లు, ఎంఈఐటివై మద్దతు ప్రాజెక్టులు రూ.16.50 కోట్లు ఆదాయం సాధించాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం వినూత్న రీసైక్లింగ్ సాంకేతికతలను పరీక్షించి ధృవీకరించడానికి పలు పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించిందని, వడోదర గతి శక్తి విశ్వవిద్యాలయంలో 5 టీపీడీ సోలార్ ప్రీ-హీటెడ్ పైలట్ ప్లాంట్ మున్సిపల్ ఘన వ్యర్థాలను ప్లాస్టో-ఫ్యూయల్‌గా మార్పిడి చేస్తుందని, కేంద్రమంత్రి తెలిపారు.

## ధర్మవరం పట్టు చేనేత ప్రగతి కోసం నిరంతర కృషి - జింకా రామాంజనేయులు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 20:** ధర్మవరం చేనేత పట్టు చీరల పరిశ్రమ ప్రగతి కి నిరంతరం కృషి చేయు వారిలో జె ఆర్ సిల్క్స్ అధినేత జింకా రామాంజనేయులు ఒకరు. ఆయన చేనేత కార్మికుల సంక్షేమం కోసం మగ్గం నేత నేయు కార్మికులు 350 మందికి, పవర్ లూమ్ ఫ్యాక్టరీ ద్వారా 500 మందికి ఉపాధి కల్పించి ఆదుకొంటున్నారు. చేనేత కార్మికుల ప్రయోజనం కోసం కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి పాలన లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతన్న భరోసా ప్రకటించడం శుభదాయకం అన్నారు. చేనేత ప్రగతి కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని వారికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 20 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గల రైతులుఅవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.లిఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ఘనంగా ముగిసిన సంగోపాంగ శ్రీ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం



**అంకుశం న్యూస్ తిరుమల ఆగస్టు 20:** భక్తుల ఐశ్వర్యం, ఆయురారోగ్య సంపదలు కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరిలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన సంగోపాంగ శ్రీ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం బుధవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. మొత్తం 32 మంది వేదపండితుల సమక్షంలో జరిగిన ఈ మహాయాగంలో వేదపారాయణం, సుందరకాండ పారాయణం తదితర వైదిక క్రతువులు జరిగాయి. ఈ యాగానికి హాజరైన టీటీడీ ఈవో జె.శ్యామలరావు మాట్లాడుతూ సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం వైభవంగా ముగిసిందని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో విశ్వశాంతి యాగాలు, హవనాలను నిర్వహించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని అన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ మహాయాగంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఎస్వీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.